క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నర్సాపూర్(జి): మండలంలోని నందన్ ఫీ డర్ 11 కేవీ లైన్‌లో మరమ్మతుల నేపథ్యంలో సోమవారం ఉదయం 9 గంటల నుంచి మ ధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సర ఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నం దన్ ఫీడర్ పరిధిలోని డొంగుర్గాం, చాక్‌పల్లి, నందన్, నందన్‌తండా గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని..వినియోగదా రులు సహకరించాలని కోరారు.

ఆర్టీసీ ఉద్యోగుల హర్షం

భైంసాటౌన్: తమకు ప్రభుత్వం పీఆర్సీ ప్రక టించడంపై ఆర్టీసీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆదివారం పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఉద్యోగులు సంబరాలు చేసు కున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 21 శాతం ఫిట్‌మె ంట్ ప్రకటించడంతో ఒకరికొకరు మిఠాయి లు పంచుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, సంస్థ ఎండీ సజ్జనార్‌కు ధన్యవాదాలు తెలిపా రు. డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, ఏఎంఎఫ్ చందు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం



మాట్లాడుతున్న వైద్యురాలు రమాదేవి

లోకేశ్వరం: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్న త పాఠశాలలో ఆదివారం బీఆర్ఎస్ నాయ కులు, వైద్యురాలు రమాదేవి ఉచిత వైద్యశి బిరం ఏర్పాటు చేయించారు. ఈశిబిరంలో 15 మంది వైద్యుల బృందం 2,680 మంది గ్రామస్తులకు వివిధ రకాల పరీక్షలు చేశారు. నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, గుం డె, క్యాన్సర్, బీపీ, షుగర్ పరీక్షలు చేసి అవస రమైన వారికి మందులు పంపిణీ చేశారు. గం గాధర్, ఈరన్న తదితరులున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నర్సాపూర్(జి): మండలంలోని నందన్ ఎక్స్ రోడ్డు వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అక్ర మంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టు కొని సీజ్ చేసి తహసీల్దార్ కార్యాలయానికి అ ప్పగించినట్లు ఎస్సై హన్మాండ్లు ఒక ప్రకటన లో తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక తర లిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

సేవాలాల్ దీక్షలు ప్రారంభం

కుంటాల: మహాశివరాత్రి పండుగను పురస్క రించుకొని మండలంలోని దౌనెల్లితండా, ఘమాపూర్‌తండా, అంబకంటితండా, రాయ పాడ్‌తండా, హనుమాన్‌నగర్‌తండా, అంబు గామ, సేవాలాల్‌తండా, మహాదేవ్ తండాల్లో ఆదివారం పలువురు సేవాలాల్ దీక్ష స్వీకరిం చారు. 41 రోజుల అనంతరం శ్రీరామనవమి రోజు మహారాష్ట్రలోని యావత్మాల్ జిల్లాలోని పొరదేవి వద్ద మాల విరమణ చేయనున్నట్లు దీక్షాపరులు తెలిపారు. ఆదివారం త ండా ల్లోని జగదాంబదేవి, రామారావ్, సేవా లాల్ మహరాజ్ ఆలయాల్లో పూజలు చేశారు.

'నాసిరకం పనులు వద్దు'

ఖానాపూర్: మండలంలోని సత్తన్‌పల్లిలో చేప ట్టిన డ్రైనేజీ పనులు నాసిరకంగా నిర్మి స్తున్నారని అదే గ్రామానికి చెందిన నాయకు లు అల్లి మల్లేశ్, డి.స్వామి, దామెర శ్రీనివాస్, ఎ.రమేశ్ ఆరోపించారు. ఆదివారం గ్రామం లో విలేకరులతో మాట్లాడారు. డ్రైనేజీ బెడ్ ఫ్లోరింగ్ చేయకుండానే పనులు చేస్తున్నా రని అన్నారు. 20 ఎంఎం కంకరకు బదులు, 40 ఎంఎం కంకర వాడుతున్నారని.. క్యూరిం గ్ సక్రమంగా చేయకుండా ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విష యమై పీఆర్ ఏఈ అన్వర్‌ను 'సాక్షి' ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు. పనులు పూర్తికాలేదని.. మరిన్ని చేయాల్సి ఉందని కాంట్రాక్టర్లు పేర్కొన్నారు.

జాతర ఏర్పాట్లు పరిశీలన

నిర్మల్: సారంగాపూర్ మండలంలోని మలక్ చించోలి మల్లన్న ఆలయ జాతర ఏర్పాట్లను ఆదివారం ఎస్సై చంద్రమోహన్ పరిశీలించా రు. ఈసందర్భంగా సోమవారం జాతర ప్రా రంభం కానున్నందున అందుకు సంబంధిం చిన వివరాలను గ్రామపెద్దలను అడిగి తెలుసుకున్నారు. సోమవారం సల్లనబళ్ల ఊరే గింపు, స్వామివారికి అర్చన, అభిషేకం అనం తరం కళాకారుల ఆధ్వర్యంలో కార్యక్రమం ఏ ర్పాటు చేసినట్లు వీడీసీ సభ్యులు తెలిపారు. భోజరాజు, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

ట్యాంకర్‌తో నీటి సరఫరా



ట్యాంకర్ వద్ద నీళ్లు పడుతున్న స్థానికులు

ఖానాపూర్: పట్టణంలోని కుమురం భీం చౌర స్తాలో ఉన్న డబుల్‌బెడ్ రూం ఇళ్ల కాలనీకి ఆ దివారం మున్సిపల్ సిబ్బంది ట్యాంకర్ ద్వా రా నీటిని సరఫరా చేశారు. నీటి కోసం కాల నీవాసులు ఆందోళన చేయడంతో స్పందిం చిన మున్సిపల్ చైర్మన్ సత్యం, వైస్ చైర్మన్ సంతోశ్ ఆదేశాల మేరకు సిబ్బంది ట్యాంకర్ ద్వారా తాగునీటిని సరఫరా చేశారు.

అధ్వాన రోడ్లతో అవస్థలు



గుంతలమయంగా బెల్గాం రోడ్డు



దొడర్నా రోడ్డు దుస్థితి



కస్రా రోడ్డు

- రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- కంకరతేలి, గుంతలు పడిన వైనం
- మరమ్మతులు చేయించాలని అధికారులకు వేడుకోలు

కుభీర్: మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు కంకరతేలి, గుంతలు పడి అధ్వానంగా మారాయి. దీంతో రాకపోకలు సాగించేందుకు ఆయా గ్రా మా ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుభీర్ మండలంలోని దార్‌కుభీర్, బెల్గాం, కస్రా, దొడర్నా, సిర్పెల్లి వెళ్లే గ్రామాల బీటీరోడ్లు తారు లేచిపోయి గుంతలమయంగా మారాయి. గత మూడేళ్లుగా మరమ్మతులు సైతం చేపట్టలేదు. వర్షా కాలం అనంతరం గుంతల్లో వేసిన గ్రావెల్ కూడా కొట్టుకుపోయింది. అధికారులు, పాలకులకు విన్న వించినా సమస్య పరిష్కరించడం లేదని వాహన దారులు వాపోతున్నారు. ఇందులో దొడర్నా, బెల్గాం, కస్రా రోడ్లు ఆర్అండ్‌బీ పరిధిలోనివి కాగా దార్‌కుభీర్, సిర్పెల్లి రోడ్లు పంచాయతీరాజ్ పరిధిలోకి వస్తాయి.

వాహనదారులకు ఇబ్బందులు..

కుభీర్ మండలంలోని కస్రా రోడ్డు తప్ప మిగిలిన గ్రామాలతోపాటు మహారాష్ట్రలోని హిమాహిత్‌నగ ర్, ఇస్లాపూర్‌తోపాటు ఇతర గ్రామాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులు దొడర్నా మార్గంలో నడుస్తాయి. గతంలో బెల్గాం గుండా ఇస్లాపూర్ వరకు బస్సులు నడిచేవి.. కాని ప్రస్తుతం రోడ్డు సరిగా లేని కారణంగా ఇస్లా పూర్‌కు ఆర్టీసీ భైంసా డిపోవారు బస్సులు నడ పడం లేదు. ఆరు నెలల కిందట అప్పటి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఎన్నికల వేళ ఈ రోడ్లకు నిధులు మం జూరయ్యాయని చెప్పినా ఇప్పటికీ పనులు ప్రారం భించలేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతిని ధులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

ప్రైవేటు వాహనాలే దిక్కు..

రోడ్లు సరిగా లేక మండలంలోని దార్‌కుభీర్, బెల్గా ం, కస్రా, దొడర్నా, సిర్పెల్లి వెళ్లే గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపడం లేదు. ఆయా గ్రామాలకు వెళ్లా లంటే ప్రైవేటు వాహనాలే దిక్కు. వారు కూడా అధికంగా చార్జీలు వసూలు చేస్తున్నారు.

వాహనాలు చెడిపోతున్నాయి



దెబ్బతిన్న రోడ్లపై నడపడం వలన వాహనాలు తొందరగా చెడిపోతున్నాయి. టైర్లు కూడా అరిగిపోతున్నాయి. వర్షాలు కురిసినప్పుడు జారి కింద పడుతున్నాం.అధికారులు సమస్య పరిష్కరించాలి.
– బి.మల్లేశ్, కుభీర్

రోడ్లు నిర్మించండి



రోడ్లు సరిగా లేక రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నాం. రోడ్ల దుస్థితి సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధులకు వివరించాం. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పనులు త్వరగా ప్రారంభం అయ్యేలా చూడాలి.
– చవాన్ లక్ష్మణ్, బెల్గాం

నిధులు మంజూరయ్యాయి

కుభీర్ నుంచి దొడర్నా మీదుగా మహారాష్ట్ర సరిహద్దు వరకు నిర్మించే రోడ్డుకు రూ.6.5కోట్లు, కుభీర్ నుంచి బెల్గాం మీదుగా మహారాష్ట్ర సరిహద్దు వరకు నిర్మించే రోడ్డుకు రూ.4కోట్లు, కుభీర్ నుంచి కస్రా వరకు నిర్మించే రోడ్డుకు రూ.రెండు కోట్లు, కుభీర్ నుంచి సిర్పెల్లి వరకు నిర్మించే రోడ్డుకు రూ.3.5కోట్లు మంజూరయ్యాయి. టెండర్ ప్రక్రియ పూర్తయింది. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రాగానే పనులు ప్రారంభిస్తాం.
– రఘు ఆర్అండ్‌బీ ఏఈ, కుభీర్

సావిత్రీబాయి పూలే వర్ధంతి



భైంసాలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భైంసాటౌన్: సావిత్రీబాయి పూలే సేవలు చిరస్మర ణీయమని పలువురు వక్తలు అన్నారు. పట్టణంలో ని కమల జిన్నింగ్ ఫ్యాక్టరీలో కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్‌రావుపటేల్ ఆధ్వ ర్యంలో ఆదివారం సావిత్రీబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్ర మంలో శంకర్ చంద్రే, ఓం ప్రకాశ్‌లడ్డా, సదాశివ్‌ప టేల్, అట్టల్ దేవిదాస్, శ్యాంరావు పటేల్, తదితరు లున్నారు. బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా భైంసా శాఖ అధ్యక్షులు ప్రసంజిత్ హెమ్లే ఆధ్వర్యంలో ఏపీ నగర్, రాహుల్ నగర్ మైత్రేయ బుద్ధవిహార్‌లో సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహించారు.

నిర్మల్: సారంగాపూర్‌లోని బస్టాండ్ ఆవరణలో అం బేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. ఈసం దర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు పిల్లి నాగయ్య, బీఎస్‌పి జిల్లా అధ్యక్షుడు మురళీధర్, వినోద్, నిమ్మల రఘు, దేవీ శంకర్, లస్మయ్య, వినోద్, శ్రీనివాస్, సూర్యం తదితరులు ఉన్నారు.

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్

భైంసాటౌన్: పండుగలను శాంతియుత వాతావర ణంలో జరుపుకోవాలని భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ సూచించారు. రంజాన్ పండుగ నేపథ్యంలో ఆదివారం పట్టణ పోలీస్‌స్టేషన్ ఆవరణలో మత్త పెద్దలతో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏఎస్పీ మాట్లాడారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటు న్నామని.. ప్రజలు పోలీసులకు సహకరించాలని కో రారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చే పడతామని పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ జాబీర్ అహ్మద్, సీఐ రాజారెడ్డి, ఎస్సైలు ఉన్నారు.

బుద్ధుడు చూపిన మార్గంలో నడవాలి



పాల్గొన్న శ్రామ్‌నేర్‌లు, బౌద్ధమహాసభ నేతలు

తానూరు: ప్రతి ఒక్కరూ బుద్ధుడు చూపిన మార్గం లో నడవాలని పూజ్యబంతే దిపంకర్‌జీ థేరో అ న్నారు. ఆదివారం మండలంలోని బెంబర గ్రామం లో 10 రోజులుగా కొనసాగుతున్న శ్రామ్‌నేర్ శిబిర్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గతంలో సామ్రాట్ అశోక్ చక్రవర్తి 80వేల బుద్ధ మందిరాలను నిర్మించినట్లు గుర్తు చేశారు. ధమ్మ దీక్ష స్వీకరించిన వారు బుద్ధుడి మార్గాలను పాటిం చాలని సూచించారు. అనంతరం పంచశీల్ జెండా ఆవిష్కరించారు. పలువురు నాయకులు మాట్లా డుతూ బుద్ధుడి చరిత్ర వివరించారు. భారతీయ బౌద్ధమహాసభ నాయకులు సంజయ్‌బోది కస్తురే, జిల్లా అధ్యక్షుడు రమేశ్‌బాబు వాగ్మారే, ప్రభాకర్ గడ్‌పాలే సూర్యకాంత్ పవార్ తదితరులు ఉన్నారు.

దశల వారీగా గ్రామాల అభివృద్ధి

- ముథోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్



కుభీర్‌లో చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామారావ్ పటేల్

తానూరు: సమస్యలను దశల వారీగా పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి చేస్తామని ముథోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్ అన్నారు. ఆదివారం మండలకేం ద్రంలోని రైతువేదికలో 106 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జౌలా(కే)–వడ్‌గాం గ్రామం వరకు ఉన్న బీటీ రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తామ న్నారు. ఇప్పటికే భైంసా మండలం శిరాల చెరువు మరమ్మతులకు రూ.20 కోట్లు మంజూరైనట్లు వెల్ల డించారు. అనంతరం నంద్‌గాం గ్రామంలో ఉపా ధిహామీ నిధులు రూ.5 లక్షలు, సింగన్‌గాం గ్రామం లో రూ.4 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ మండ లాధ్యక్షుడు వై చిన్నారెడ్డి, సాయినాథ్, శివాజీప టేల్, చక్రధర్‌పటేల్, లక్ష్మణ్‌రెడ్డి, సోమ్‌నాథ్, తహ సీల్దార్ లింగంమూర్తి, ఎంపీడీవో మోహన్‌సింగ్ తదితరులు ఉన్నారు.

కుభీర్: రాజకీయాలకతీతంగా గ్రామాలను అభివృ ద్ధి చేస్తానని ఎమ్మెల్యే రామారావ్ పటేల్ అన్నారు. ఆదివారం తహసీల్దార్ కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కు లు పంపిణీ చేశారు. తహసీల్దార్ ఎం.సోము, ఏశాల దత్తాత్రి, కనకయ్య, గణపతి, రాజు, దత్తాత్రి పాల్గొన్నారు.

భైంసాలో..

భైంసాటౌన్: పట్టణంలోని నర్సింహ కల్యాణ మండ పంలో భైంసా, కుంటాల మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే రామారావ్ పటేల్ కల్యా ణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీలు అబ్దుల్ రజాక్, గజ్జారాం , నాయకులు బి.గంగాధర్, సోలంకి భీంరావు, సావ్లి రమేశ్, కౌన్సిలర్లు, తహసీల్దార్ ప్రవీణ్‌కుమా ర్ తదితరులు ఉన్నారు.

ఖబ్రస్థాన్, ఈద్గా అభివృద్ధి కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

ఖానాపూర్: పట్టణంలోని ఉర్దూభవన్‌లో ఖబ్రస్థాన్, ఈద్గా అభివృద్ధి కమిటీ కార్యవర్గాన్ని శనివారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపీపీ మోహిద్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అన్ని వార్డుల ప్రతినిధులు, మజీద్ కమిటీల సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణంలోని కు మురం భీం చౌరస్తాలో ఉన్న 110 ఎకరాల డంపిం గ్‌యార్డు వెనుక రెండెకరాల్లో ఈద్గా, ఖబ్రస్థాన్ అభి వృద్ధి కోసం కమిటీ ద్వారా పనులు చేపటాల్సి ఉం టుందని పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం..

కమిటీ అధ్యక్షుడిగా షబ్బీర్‌పాషా, ఉపాధ్యక్షులుగా షోయబ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శిగా ఖైసర్ మోహినొద్దీన్, కార్యదర్శిగా షౌకత్‌పాషా, సహాయ కార్యదర్శిగా మెహరాజుద్దీన్, కోశాధికారిగా వాసె ఖాన్, న్యాయ సలహాదారులుగా సలీంఖాన్, ఆసిఫ్‌అలీ, గౌరవ సభ్యులుగా మౌలానా ఖైసర్, కలీం, ఎంఏ అఖిల్, గౌరవ అధ్యక్షులుగా మజీద్, ఖలీల్, ముఖ్య సలహాదారులుగా యూసుఫ్‌ఖాన్, అమానుల్లాఖాన్, హమీదుద్దీన్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మజీద్ కమిటి సభ్యులు మున్వర్ ఖాన్, బషీర్ అహ్మద్, సయ్యద్ ఫహీం, సత్తార్, యాకుబ్, షాబిర్‌హుస్సేన్, యూనిస్, రహీం, వెఖర్, ఆయూబ్, రైస్ మౌలానా, ఖైసర్ మౌలానా, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం

కడెం: కడెం ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కృష్ణసాగ ర్‌రెడ్డిని ఆదివారం కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎస్సైని శాలువాతో సన్మానించారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు బరుపటి రమేశ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్య క్షుడు తరి శంకర్, జగన్‌రెడ్డి, శ్రీకాంత్, రహీం, యాదగిరి, ఆశోక్, రాజన్న తదితరులు ఉన్నారు.

సారంగపూర్‌లో..

నిర్మల్: సారంగపూర్ నూతన ఎస్సై చంద్రమో హన్‌ను ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఆ సంఘం మండలాధ్యక్షుడు పిల్లి నాగయ్య, బీఎస్‌పి జిల్లా అధ్యక్షుడు మురళీధర్ తదితరులు ఉన్నారు.

సీఐని కలిసిన నాయకులు

నిర్మల్‌టౌన్: పట్టణ పోలీస్‌స్టేషన్ సీఐగా బాధ్యత లు స్వీకరించిన అనిల్‌ను ఆదివారం ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈసందర్భంగా వారికి పూలమొక్క అందించి శాలువాతో సన్మానించారు. ఇందులో చత్ర యువ సంఘర్ష సమితి జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ అరవింద్ తదితరులు ఉన్నారు.

వలంటీర్ల సమావేశం విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న మౌనిక

నిర్మల్‌టౌన్: హైదరాబాద్‌లో ఈనెల 12న నిర్వహిం చే బీజేపీ సోషల్ మీడియా వలంటీర్ల సమావేశం వి జయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మౌనిక సుంకెర అన్నారు. జిల్లా కేంద్రం లోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం సోషల్ మీడియా ఆదిలాబాద్ పార్లమెంట్ సన్నాహక సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సోషల్ మీ డియా ప్లాట్‌ఫామ్ కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర హోం మ ంత్రి అమిత్ షా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య, జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాజీరావ్ పటేల్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిరుమల చారి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, జిల్లా సోషల్ మీడియా కో– కన్వీనర్ మల్లారెడ్డి, నిర్మల్, ముథోల్, ఖానాపూర్ అసెంబ్లీల సోషల్ మీడియా కన్వీనర్ శేఖర్, రవికుమార్, శ్రీధర్, మండలాల కన్వీనర్లు, కో కన్వీనర్లు పాల్గొన్నారు.

చైర్మన్‌కు సన్మానం

ఖానాపూర్: పట్టణ మున్సిపల్ చైర్మన్ చిన్నంసత్యం తోపాటు లక్ష్మణచాంద ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 1993–94లో పదోతరగతి చదువుకున్న మిత్రు లు ఆదివారం ఖానాపూర్‌లో చైర్మన్ సత్యం దంప తులను గజమాలతో సన్మానించారు. రాజకీయంగా మరింత ఎదగాలని వారు ఆకాంక్షించారు.

'కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి'

సారంగపూర్: కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కరిపె విలాస్ అన్నారు. ఆదివారం మండలంలోని మలక్‌చించోలి, కంకెట గ్రామాల్లో ఉపాధిహామీ నిధులు రూ.10లక్షలతో నిర్మించే సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఆ యన మాట్లాడుతూ కేంద్రం నిధులతో చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తాము చేస్తున్నట్లుగా చెప్పు కోవడం హాస్యాస్పదమని అన్నారు. ప్రజలు గమని స్తున్నారని.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చె బుతారని పేర్కొన్నారు. మేకల లక్ష్మణ్, ఎగ్గం స రి త, రాంశంకర్‌రెడ్డి, వడ్డి రాజేందర్‌రెడ్డి, గంగారెడ్డి, రాజేశ్వర్, కొరిపెల్లి రాజు, శ్రావణ్‌కుమార్, కరు ణసాగర్, పోతన్న తదితరులు ఉన్నారు.

జ్యోతిర్లింగాలు అందజేత



జ్యోతిర్లింగాలను దర్శించుకుంటున్న భక్తులు

కుభీర్: మండలంలోని పార్డి(బి) రాజరాజేశ్వరస్వా మి ఆలయానికి గ్రా మానికే చెందిన మడి పోశెట్టి అనే భక్తుడు సుమారు రూ.50 వేల విలువైన 12 జ్యోతిర్లింగాలను(విగ్రహాలు) తయారు చేయించి అందించాడు. ఆదివారం జాతర నేపథ్యంలో ఆల యంలో జ్యోతిర్లింగాలను భక్తుల సందర్శన కోసం ఉంచారు. పోశెట్టి ఇటీవల దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న జ్యోతిర్లింగాలను దర్శించుకున్నాడు. ఈ సందర్భంగా ఎంపీపీ తూము లక్ష్మీబాయి, తాజా మాజీ సర్పంచ్ పుష్ప, బీఆర్ ఎస్ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, భక్తులు పూజలు చేశారు.

అ'పూర్వ'ం.. ఆత్మీయ సమ్మేళనం



సోన్ మండలం న్యూవెల్మల్ బొప్పారంలో సమావేశమైన పూర్వవిద్యార్థులు

సోన్: మండలంలోని న్యూవెల్మల్ బొప్పారం జెడ్పీ హైస్కూల్‌లో 2007–2008లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం పేరిట ఆదివారం చదువుకున్న పాఠశాలలో కలు సుకున్నారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరిం చుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సరదాగా గడిపా రు. తమకు చదువు చెప్పిన గురువులను ఆహ్వా నించి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయుడు నాలం విద్యాసాగర్ మాట్లాడారు. పూర్వ విద్యార్థుల క్రమశిక్షణ కమిటీ ఏర్పాటు చేసి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. 149 మంది పూర్వ విద్యార్థులకు 80మంది హా జరయ్యారు. ఉపాధ్యాయులు మునీందర్‌రాజు, నీల రమేశ్, సురేందర్‌రెడ్డి, నహీద్‌పాషా, నుగురు రమేశ్, రామకృష్ణారావు, లింగయ్య, అబ్దుల్‌హై, గంగా సురేశ్, పాల్దే సురేశ్ పాల్గొన్నారు.

మన్మద్‌లో పదో తరగతి విద్యార్థులు..

లోకేశ్వరం: మండలంలోని మన్మద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1995–1996 విద్యాసంవత్స రంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం పేరిట ఇదే పాఠశాలలో కలుసుకున్నారు. వివిధ ప్రాంతాలు, వృత్తుల్లో స్థిరపడ్డవారంతా 28 ఏళ్ల తరువాత ఒక్కచోట చేరి సందడి చేశారు. ఆత్మీయంగా పలకరించుకుని ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకు న్నారు. అప్పటి ఉపాధ్యాయులు రుక్మారెడ్డి, రవీం దర్‌రెడ్డి, మల్కారెడ్డి, నారాయణ్, సురేఖర్, రమేశ్, భీంరావును సన్మానించారు.

నిర్మల్‌లో డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు..

నిర్మల్‌ఖిల్లా: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1997–2000లో బీఎస్సీ (బీజెడ్‌సీ) పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం పట్టణంలోని మయూరి ఇన్ మినీ ఫంక్షన్‌హాలులో అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఉద్యోగ, ఉపాధి నిమిత్తం వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డవారు ఒక చోట కలిసి తమకు చదువు చెప్పిన అధ్యాపకులు అశోక్‌కుమార్, వినోద్‌కుమార్, పోశెల్లి తదితరు లను సన్మానించారు. ఈ బ్యాచ్‌లో 90 శాతం మంది ఉపాధ్యాయ వృత్తిలో ఉండడం, మిగతా వారు వ్యాపారాల్లో రాణిస్తుండటం సంతోషంగా ఉందని అధ్యాపకులు పేర్కొన్నారు.



లోకేశ్వరం మండలం మన్మద్‌లో..

హుండీ ఆదాయం లెక్కింపు

ముథోల్: మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో మల్ల న్న ఆలయ జాతర సందర్భంగా దేవుడికి భక్తులు సమర్పించిన కట్న కానుకలను ఆదివారం లెక్కిం చారు. హుండీలో నగదు రూ.6.86లక్షలు, మూడు గ్రాముల బంగారం, అరకిలో వెండి సమకూరినట్లు యాదవసంఘం నాయకులు పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, నిమ్మ పోతన్న, సాయిరెడ్డి, రాజన్న పిట్టల యాదవ్, ఆ సంఘం ప్రధాన కార్య దర్శి తాలూకా కె.గురుప్రసాద్‌యాదవ్, రాంరెడ్డి, దిగంబర్, మల్లారెడ్డి, గంగారెడ్డి పాల్గొన్నారు.